విషపురుగులతో జాగ్రత్త

- వర్షాలతో అన్ని చోట్లా పరుచుకున్న పచ్చదనం
- రాత్రి వేళల్లో జాగ్రత్తలు తీసుకోవడం మంచిది
- వ్యవసాయ పనుల్లో అన్నదాతలు నిమగ్నం


ప్రాణాంతక విషపురుగులు

రొళ్ల: వర్షాకాలం ప్రారంభంతో అన్ని ప్రాంతాలూ పచ్చదనంతో నిండాయి. బీడు భూములు, అటవీ ప్రాంతాల్లో కూడా మొక్కలు ఏపుగా పెరిగి పచ్చదనం పడకేసినట్లు కనిపిస్తోంది. దీంతో పాములు, విష పురుగులు విచ్చల విడిగా సంచరిస్తుంటాయి. ఈ సమయంలోనే కుంటలు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, గడ్డి వాములు, పేర్చిన కట్టెలు, ఇటుకలు వంటి ఇతరాత్ర చోట్ల ఆవాసంగా విషపురుగులు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు, అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండే వారు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా కూడా విష పురుగులు, పాము కాటుకు గురయ్యే అవకాశం లేకపోలేదు.

ఆహారం కోసం బయటకు...

వర్షాకాలం కావడంతో ముఖ్యంగా కప్పలు ఎక్కువ బయటకు వచ్చేస్తుంటాయి. వాటితో పాటు బల్లులు, ఎలుకలు, తొండలను కూడా పాములు వేటాడుతుంటాయి. కుంటలు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, గడ్డి వాములు, పేర్చిన కట్టెలు, ఇటుకలు ఇతరాత్ర ప్రదేశాల్లో విష పురుగులు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కూడా పాము కాటుతో ప్రాణాల మీదుకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. మడకశిర ప్రాంతంలో ఎక్కువగా కట్ల పాము, తాచు పాము, రక్త పింజర, వంటి విష పూరిత పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఒక వేళ ఎవరైనా పాముకాటుకు గురైతే సరైన సమయానికి వైద్యం అందకపోతే ఒక్కోసారి ప్రాణాలు కూడా పోగొట్టుతోవాల్సిందే.

పాము కాటు ఇలా..

పాములకు చెవులు లేనప్పటికి వాటి శరీరం కింద భాగంలో ఉండే ప్రత్యేక పొలుసులు ద్వారా శబ్ద ప్రకంపనలను గ్రహిస్తాయి. వేడి రక్తం ప్రవహించే జంతువులు, మనుషులు సమీపంలోకి వచ్చినప్పుడు అవి వెంటనే వాటిని గుర్తించి కాటు వేస్తాయి. పాములు ఏకాంతానికి భంగం కలిగినప్పుడు లేక ప్రాణ భయం ఉన్నప్పుడు, ఎవరైనా ఆకస్మాత్తుగా తొక్కినప్పుడు మాత్రమే అవి కాటు వేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

జాగ్రత్తలు పాటించాలి...

ప్రధానంగా గ్రామీణా ప్రాంతాల్లో మాత్రం విషపురుగులు, పాములు ఇతరాత్ర ప్రాణాతంక క్రిమి, కీటకాలు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అవి కాటు వేసే ప్రమాదం లేకపోలేదు. వర్షా కాలంలో ఎక్కువ శాతం రైతులు, కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటు పాము కాటుకు గురయ్యే ప్రమాదాలు ఎక్కువ శాతం కనిపిస్తుంటాయి. వర్షా కాలంలో పాములు కూడా ఎక్కువగా గుడ్లను పొదిగి పిల్లలు చేసే సమయం కూడా. కప్పలు కూడా బయటకు వచ్చే సమయం కావడంతో వాటిని వేటాడేందుకు పాములు విపరీతంగా సంచరిస్తుంటాయి. పొలం గట్లు, అటవీప్రాంతాలు, పొదల్లో ఎక్కువగా తిరుగుతుంటాయి.

జాగ్రత్తలు తప్పనిసరి..

గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో తిరిగే వారితో పాటు పొలాల దగ్గర నిద్రించే రైతులు, కూలీలు మాతం వెంట టార్చ్ లైటు ఉంచుకోవాలి. ఉన్న ప్రదేశాలను రోజూ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. పాములు కిరోసిన్, పెట్రోలు, డీజిల్ వంటి వాసన భరించలేవు. ఎక్కువగా ఉన్నచోట వీటిని ఉపయోగిస్తే మరీమంచిది. రైతులు, కూలీలు రాత్రి వేళల్లో తిరిగేటప్పుడు కూడా మోకాళ్ల వరకు రబ్బరు బూట్లు వేసుకోవడం ఉత్తమం. గడ్డి పని చేసే వారు చేతికి రబ్బరు తొడుగులు తొడుక్కోవాలి. ప్రతి ఒక్కరూ కూడా ఇళ్ల చుట్టూ పక్కల పొదలు లేకుండా చూసుకోవడం మంచిది.

ప్రథమ చికిత్స ఇలా చేసుకోవాలి...

- పాము కాటు వేసిన పై భాగంలో వెంటనే రక్త ప్రసరణ జరగకుండా బిగించి తాడుతో కట్టాలి. కాటు వేసిన శరీర భాగంలో బ్లేడుతో గాయం చేసి రక్తం కారనివ్వాలి.
- పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ఉండాలి. పక్కన వ్యక్తి ఉంటే బాధితుడికి ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించాలి.
- కాటు వేసిన పాము అంతకు ముందు ఆహారం తిన్న, మరో జీవికి కాటు వేసిన విషం తీవ్రత తక్కువగా ఉండేందుకు అవకాశం ఉంటుంది.
- పాము కాటు వేసిన వ్యక్తికి ఎట్టి పరిస్థితుల్లోను ఆహారం ఇవ్వకూడదు. నడిపించడంతో పాటు పరిగెత్తించకూడదు.
- నాటు మందు, మాత్రలు అని కాలయాపన చేయకుండా వెంటనే దగ్గర్లోని వైద్యశాలకు తరలించాలి.
- పాము కాటుకు గురైన వ్యక్తిని నిద్ర పోకుండా చూసుకుని, కదలించకుండా ఆసుపత్రికి చేర్చాలి.
- ఇలా చేయడం వల్ల ప్రమాదం నుంచి బయట పడేందుకు అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

భయపడాల్సిన అవసరం లేదు



పాము కాటుకు గురైన వ్యక్తి భయ పడాల్సిన అవసరం లేదు. ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకురావాలి. పాము కాటుకు గురైన వ్యక్తి ధైర్యం కోల్పోకుండా చూసుకోవాలి. ఆసుపత్రికి చేరిన తర్వాత విషయాన్ని వైద్యులకు తెలియజేయాలి. విష పూరిత పాము కాటు వేసినట్లు నిర్ధారించుకున్న తర్వాతనే విరుగుడు కోసం యాంటీ స్నేక్ వినమ్ మందును కాటు వేసిన వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ఈ మందు సీహెచ్‌సీలో అందుబాటులో ఉంది.

– డాక్టర్ సృజన,
సివిల్ అసిస్టెంట్ స్పెషలిస్ట్ సర్జన్, సీహెచ్‌సీ, రొళ్ల

క్లుప్తంగా

మాజీ సీఎంను కలసిన న్యాయవాది


నాగరాజును అభినందిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్

పెనుకొండ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని పెనుకొండకు చెందిన న్యాయవాది, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగరాజు కలిశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం లీగల్ సెల్ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సీఎం గతేడాది జూలైలో నాగరాజు లా నేస్తంపై పెనుకొండలో జరిపిన సమావేశాన్ని గుర్తు చేసి అభినందించారు.

ఎంపీని కలిసిన డీఎస్పీ

పెనుకొండ: హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే. పార్థసారథిని పెనుకొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ డీఎస్పీతో పలు విషయాలపై చర్చించారు.

నగర పంచాయతీ కమిషనర్ బదిలీ

పెనుకొండ: స్థానిక నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ కళ్యాణదుర్గంకు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులను జారీ చేసింది. అయితే ఇక్కడికి ఎవరినీ నియమించ లేదు.

ప్రత్యేక ఓటరు నమోదు


యాప్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి: మండల వ్యాప్తంగా గురువారం ఉదయం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరిగింది. ప్రత్యేక ఓటరు నమోదు (స్పెషల్ సమ్మరి రివిజన్–2025)లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటా సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని మైదుగోళం పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ సౌజన్యలక్ష్మి సందర్శించారు. బీఎల్‌ఓ యాప్‌లో సర్వే తీరుతెన్నులను పరిశీలించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓ కరుణాకర్, సూపర్‌వైజర్ గౌస్ పాల్గొన్నారు.

వీల్‌చైర్ల వితరణ

లేపాక్షి: స్థానిక ఎమ్మార్సీలో గురువారం దాత కుమార్ సమకూర్చిన రెండు వీల్‌చైర్లను ఎంఈఓ నాగరాజు ఇద్దరు పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు నరసమ్మ, హర్షిణి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఎంపిక



కొత్తగా ఎంపికైన ఎస్‌ఎఫ్‌ఐ నూతన కార్యవర్గ సభ్యులతో బాబావలి

పరిగి: ఎస్‌ఎఫ్‌ఐ(స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) మండల నూతన కమిటీ సభ్యులను గురువారం పరిగిలో ఎంపిక చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల అధ్యక్షుడిగా భగత్, కార్యదర్శిగా మహేష్, ఉపాధ్యక్షులుగా అభి, వినోద్, ప్రశాంత్‌కుమార్, సహాయ కార్యదర్శిగా మహేంద్రతో పాటూ మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

భక్తిశ్రద్ధలతో సంకష్ట హరచతుర్థి

హిందూపురం: సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని గురువారం రాత్రి వినాయకుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాసనగర్, బెంగళూరు రోడ్డులోని గణపతి ఆలయంలో మహా గణాధిపతికి పంచామృతాభిషేకాలు చేపట్టారు. రాత్రికి ఆలయ ఆవరణలో సంకష్ట హర మహాగణపతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు ఉపవాసదీక్షలు విరమించి గణపతికి కుంకుమార్చన జరిపించారు. తీర్థప్రసాదాలను స్వీకరించి ఉపవాసదీక్షలను విరమించారు.

26న శ్రీకృష్ణ జన్మాష్టమి

హిందూపురం: స్థానిక పీడీ రోడ్డులోని వాసవీ ధర్మశాలలో బెంగళూరు ఇస్కాన్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈనెల 26న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నారు. ఇందుకోసం మధుర నుంచి ప్రత్యేకంగా శ్రీకృష్ణుడి ప్రతిమను తీసుకొస్తున్నారు. కృష్ణాష్టమి రోజున ఉచిత ప్రత్యేక అర్చన కోసం వాసవీ ధర్మశాలలో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

ఈడిగ సామాజిక వర్గాన్ని ఆదుకుంటాం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్

పావగడ: స్థానిక ఆర్య ఈడిగ సామాజిక వర్గాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని చళ్లకెర క్రాస్‌లోని ఈడిగ సముదాయ భవనంలో గురువారం నిర్వహించిన నారాయణ గురూజీ 170వ జయంత్యుత్సవాల్లో ఆయన మాట్లాడారు. ఈడిగ సామాజిక వర్గానికి చెందిన సినీ నటుడు డాక్టర్ రాజ్‌కుమార్, మాజీ సీఎం బంగారప్ప, మాజీ మంత్రి కాగోడు తిమ్మప్ప తదితరులు ఉన్నత పదవులు అలంకరించి, గుర్తింపు పొందారన్నారు. ఈడిగ సముదాయ భవన నిర్మాణానికి తన వంతు నిధులు సమకూరుస్తానన్నారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూదిబెట్ట వీరాంజనేయ, విశ్రాంత డీఎస్పీ రామకృష్ణ, రామప్ప, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ


అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్: మునిమడుగు గ్రామంలో గురువారం కియా కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలోని 37 మంది రైతుల పొలాల్లో జామ, మామిడి తదితర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ మాట్లాడుతూ చిన్నారులకు ఉపయోగపడేలా దుద్దేబండ, బొజ్జిరెడ్డిపల్లి, మునిమడుగులో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మిస్తున్నామన్నారు. ప్రతి కేంద్రంలో కిచెన్, క్లాస్ రూం, బాత్ రూం, ఆటస్థలం ఉంటాయన్నారు. పెనుకొండ, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 20 గ్రామాల్లో 600 మంది రైతులతో పండ్ల మొక్కలు పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు. సీడీపీఓ శాంతలక్ష్మి, సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సత్కారం


బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు సన్మానం నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: చదువులో రాణించి, బంగారు పతకాలు సాధించిన పావగడకు చెందిన విద్యార్థులను సత్కరించారు. గురువారం స్థానిక బీఆర్సీ మీటింగ్ హాలులో నవోదయ హవ్యాసి కళా సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాము అనే విద్యార్థి ఎంఏ కన్నడలో ఆరు బంగారు పతకాలు, కేపీ పవిత్ర అనే విద్యార్థిని గణితంలో మూడు, ఇతిహాసంలో నాగేంద్ర రెండు బంగారు పతకాలు సాధించారు. కామర్స్ విభాగంలో బంగారు పతకం సాధించిన హిమప్రియ, వృక్ష శాస్త్రంలో సుమతి బంగారు పతకం సాధించింది. స్థానిక జేఎంఎఫ్‌సీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి మాదేశ్ చేతుల మీదుగా సన్మానించారు. వీరితో పాటు నీట్ పరీక్షల్లో 720 మార్కులకు 710 మార్కులు సాధించిన హెచ్‌ఎం ప్రజ్వల్, మాజీ సైనికుడు శ్రీరామ్, రాష్ట్ర స్థాయి క్రీడాకారిణి రితు శ్రీని సన్మానించారు. కార్యక్రమంలో బీఈఓ ఇంద్రాణమ్మ, నవోదయ సంస్థ అధ్యక్షుడు ఈరణ్ణ, కారనాగప్ప, పాతణ్ణ, బొమ్మణ్ణ, గణేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

అమరాపురం: గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జయరామ్, ఏపీఓ జగదీష్, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదు చేసుకోండి


మెళవాయిలో ఈ-క్రాప్ బుకింగ్ చేస్తున్న దృశ్యం

అమరాపురం: మండలంలో ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఏఓ మంజునాథ తెలిపారు. వేరుశనగ, జొన్న, రాగి, కొర్ర, పండ్ల తోటలు, కూరగాయలు, తదితర పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. గురువారం మండలంలోని తమ్మడేపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 150లో హనుమందరాయప్ప పొలంలో సాగు చేసిన వేరుశనగ పంటను వీఏఏ రమ్య పంట నమోదును ప్రారంభించారు.

మడకశిరరూరల్: ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జ్ లావణ్య తెలిపారు. గురువారం మెళవాయిలో రైతులు సాగు చేసిన పంట పొలాల్లో ఈ– క్రాప్ బుకింగ్ చేశారు.

ఖాతాదారులకు కొత్త పాసుపుస్తకాలు

అమరాపురం: స్థానిక కెనరా బ్యాంకులో ఖాతాదారులకు నూతన పాసుపుస్తకాలను బ్యాంకు సిబ్బంది గురువారం అందజేశారు. గురువారం రోజు కొత్త పాసు పుస్తకాలను వినియోగదారులకు అందజేసినట్లు బ్యాంకు మేనేజర్ బెహరా తెలిపారు. బ్యాంకులోని ఖాతాదారులు కొత్త పాసు పుస్తకాలను తీసుకెళ్లాలని సూచించారు.

రేపు ఏడు శనివారాల వ్రతం

మడకశిర: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ ఆవరణంలోని శనివారం ఏడు శనివారాల వ్రతాన్ని నిర్వహించనున్నారు. గురువారం ఆలయంలో ఏడు శనివారాల వ్రతం ఏర్పాట్ల పై చర్చించడానికి వలంటీర్ల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు.

సోలార్ ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వండి


ఆందోళన చేస్తున్న బీఎస్‌పీ నాయకులు

పావగడ: తాలూకాలోని తిరుమణి ప్రాంతంలో నెలకొన్న సోలార్ ప్రాజెక్ట్‌లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాలూకా బహుజన సమాజ్ వాది పార్టీ నాయకులు చేపట్టిన నిరవధిక ధర్నా మూడోరోజుకు చేరుకుంది. స్థానిక తాలూకా కార్యాలయ ఆవరణలో నిరవధిక ధర్నా చేసుతన్నారు. గురువారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.హనుమంతరాయ మాట్లాడుతూ సోలార్ పార్క్ ఏర్పాటుకు 13 వేల ఎకరాల భూమిని అందించిన రైతుల బిడ్డలకు అరకొరగా ఉద్యోగాలు అందించి, స్థానికులకు సెక్యూరిటీ ఉద్యోగాలు కట్టబెట్టి, ముఖ్యమైన టెక్నికల్ ఉద్యోగాలన్నీ ఇతర రాష్ట్రాల వారికి అందిస్తున్నారని ఆరోపించారు. వెంటనే తాలూకాలోని 5 వేల మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఏసీ గోటూరి శివప్ప, సోలార్ పార్క్ అధికారులు జోక్యం చేసుకొని స్థానికులకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ధర్నాలో బీఎస్‌పీ జిల్లా నాయకులు గురుమూర్తి, గోపాల్,రుద్రప్ప, భరత్ కుమార్, తాలూకా బీఎస్పీ అధ్యక్షుడు వదనకల్లు తిప్పేస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

హిందూపురం అర్బన్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని అగ్నిమాపక అధికారి ప్రభాకర్ తెలిపారు. గురువారం మండలంలోని గోళ్లాపురంలో అగ్ని ప్రమాదాలపై నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే భయపడకుండా మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాలన్నారు. అలా సాధ్యం కాని సమయంలో దూరంగా వెళ్లాలని తెలిపారు. గ్యాస్ సిలిండర్ వద్ద మంటలు వ్యాపిస్తే వెంటనే తడి గోనె సంచితో మంటలు బయటకు రాకుండా పూర్తిగా కప్పాలన్నారు. మంటలు ఆర్పి సిలిండర్‌ను బయటకు తీసుకొస్తే ప్రమాదం జరగకుండా నివారించుకోవచ్చన్నారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలతోపాటు అత్యవసర సమయంలో అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, సర్పంచ్ దేవరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి


ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, అధికారులు

మడకశిర: హాస్టల్ విద్యార్థుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అధికారులకు తెలియజేశారు. గురువారం మడకశిర రోడ్లు భవనాలశాఖ అతిథి గృహం ఆవరణలో పెనుకొండ బీసీ సంక్షేమశాఖ డివిజన్ అధికారి గంగాధర్, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. 2024–25 విద్యా సంవత్సరంలో హాస్టల్స్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ సీటు కేటాయించాలన్నారు. సంక్షేమశాఖ అధికారులు పెద్దన్న, హుస్సేన్, వెంకటేష్, వెంకటరమణ, శ్రీనివాసులు, మధుసూదన్, సికిందర్ బాషా, సునీత పాల్గొన్నారు.

కొంకల్లులో ఎమ్మెల్యే పర్యటన

గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గురువారం పర్యటించారు. గ్రామంలో అతిసార ప్రబలింది. అదుపులోకి రాకపోవడంతో డీఎంహెచ్‌ఓ మంజువాణి ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే చేశారు. మరో మూడు కొత్త కేసులు నమోదైనట్లు మెడికల్ ఆఫీసర్ శాంతి తెలిపారు. ఎమ్మెల్యే కూడా గ్రామాన్ని సందర్శించి, వైద్యశిబిరాన్ని పరిశీలించారు. అతిసారంతో మృతిచెందిన కుటుంబాలకు రూ.20 వేల నగదు అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌మూర్తి, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సర్పంచ్ కవిత, వైద్య సిబ్బంది ల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి భూమిపూజ

మడకశిరరూరల్: మండలంలోని గుండుమలలో ఓబుళమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గురువారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 1న సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యారు. గ్రామానికి చెందిన ఓబుళమ్మ అనే పేద మహిళ ఇల్లు లేదని సీఎం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఇల్లు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సత్యనారాయణ, డీఈ శివకుమార్‌నాయక్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, ఏఈ భాస్కర్, వివిధ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

హిందూపురం టౌన్: బాలల రక్షణ, వసతి గృహాల్లో బాలలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డి రమణమ్మ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పట్టణంలోని నిర్వహిస్తున్న బాలల రక్షణ గృహాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గృహాలు, జూనియర్ జస్టిస్ యాక్ట్ ప్రకారం లైసెన్సులు పొందిన వసతి గృహాలను జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది డీపీఓ ఖలీల్ బాషా, డీసీపీఓ మహేష్, పీఓలు నాగలక్ష్మి, మురళి, ఎల్‌సీపీఓ మల్లేష్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ప్రభుత్వ బాలికల వసతి గృహం, శ్రీసత్యసాయిసేవాసదన్ బాలుర వసతి గృహంలో నిర్వహిస్తున్న రికార్డులను, పిల్లలకు అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. హోంలో నిర్వహిస్తున్న మూమెంట్ రిజిష్టర్లను పరిశీలించి సూచనలను ఇచ్చారు. వసతి గృహాల్లో బాలల సంరక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. పిల్లలకు అన్ని వసతులు కల్పించాలన్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని అందజేయాలన్నారు.

ఎస్పీని కలసిన డీఎస్పీ మహేష్


ఎస్పీ రత్నకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఎస్పీ మహేష్

పుట్టపర్తి టౌన్: హిందూపురం డీఎస్పీ కేవీ మహేష్ ఎస్పీ రత్నను ఆమె క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ శాంతిభద్రతలపై దృష్టి సారించాలని డీఎస్పీకి సూచించారు. హిందూపురం రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో మద్యం, ఇసుక అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని, వాటికి అడ్డుకట్టవేయాలని ఆదేశించారు.

హెచ్‌ఎంను సస్పెండ్ చేయండి

పావగడ: పాఠశాలలో అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెచ్‌ఎం హనుమంతరాయప్పను వెంటనే సస్పెండ్ చేయాలని పాఠశాల అభివృద్ధి సమితి సభ్యుడు రవి డిమాండ్ చేశాడు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాలూకాలోని బెళ్లిబట్లు గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం హనుమంతరాయప్ప విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. పిల్లలకు పాఠాలు చెప్పకుండా గెస్ట్ టీచర్‌తో పులిమేక ఆట ఆడుతున్నాడని, మధ్యాహ్న భోజనానికి వచ్చిన గోధుమలు అమ్ముకుంటున్నాడనర్నారు. పాఠశాలకు రోజూ మద్యం సేవించి వస్తాడని, పిల్లలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లు ఇవ్వడని, వంట గది అధ్వానంగా ఉన్నా పట్టించుకోడన్నారు. ఆయన ప్రవర్తన నచ్చక తాను ఎస్‌డీఎంసీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించాడు. వెంటనే బీఈఓ ఇంద్రాణమ్మ, మధ్యాహ్న భోజన పథకం అధికారి శంకరప్ప పాఠశాలను పరిశీలించి హెచ్‌ఎం హనుమంతరాయప్పను విధుల నుంచి తప్పించాలని కోరారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన


ఆందోళనలో పాల్గొన్న సిబ్బంది

గోరంట్ల(సోమందేపల్లి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సహకార బ్యాంకు ఉద్యోగులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎటువంటి శిక్షణ ఇవ్వకుండా కంప్యూటరీకరణ చేపట్టడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని మేనేజర్ గుప్తా తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అనుభవం కలిగిన ఓ ప్రైవేటు కంపెనీ ద్వారా సొసైటీల కంప్యూటరీకరణ చేపట్టారన్నారు. అయితే ఇక్కడ ఉద్యోగులతో కంప్యూటీకరణ చేపట్టడంతో రోజువారి లావాదేవీలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. సకాలంలో పనులు చేయలేదని షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

శుభకార్యం

గుడిబండ: మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మంటపంలో గురువారం గుడ్డదహళ్లికి చెందిన గంగభూషణ్ కుమార్తె రేఖ వివాహ వేడుక జరిగింది. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, రమేష్, కేశవమూర్తి, తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండలంలో గురువారం జరిగిన పలు శుభ కార్యాలకు మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ హాజరయ్యారు. గౌరాజుపల్లికి చెందిన తిమ్మారెడ్డి నూతన గృహ ప్రవేశం, అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బోయ గోపాల్ భార్య సీమంతం కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు బి.నారాయణ రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, పెనుకొండ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, ఉజ్జినప్ప, వీరేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: సోమందేపల్లికి చెందిన బోయ రామాంజనేయులు, చౌడమ్మల కుమారుడు గంగాధర్, హేమలత వివాహం స్థానిక మిట్టాంజనేయస్వామి వద్ద గురువారం జరిగింది. ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సీసీ హరి, వైఎసార్ సీపీ నాయకులు రమాకాంతరెడ్డి, నరసింహమూర్తి, శ్రీరాములు, యూడీ కుళ్లాయప్ప, నీరుగంటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.